# సూర్య

## కర్నూలు | నంద్యాల

శనివారం | 30 సెప్టెంబర్ 2023 | పేజీలు 8


# అవుకులో భారీ వర్షం

## మెట్ట రైతులలో హర్షం



అవుకు రిజార్వాయర్ జలకళ దృశ్యం

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలంలో గత రాత్రి భారీ వర్షం కురవడంతో మెట్ట ప్రాంత రైతుల్లో ఆనందం వ్యక్తమైందని రికార్డుల ప్రకారం గత రాత్రి 44.4ఎం.ఎం వర్షం రికార్డు అయ్యింది. అంతేకాకుండా పల్లెల్లో కురిసిన వర్షంతో భారీగా ఎత్తిపోతలు వచ్చి వాటి ద్వార అవుకు రిజర్వాయర్‌కు జలకళ సంతరించుకుంది. ప్రస్తుతం 218మీటర్ల నీటి సామర్థ్యం రిజర్వాయర్ కలిగి ఉందని అధికారులు తెలిపారు. ఎస్.ఆర్.బీ.సీ ద్వార ప్రస్తుతం 50క్యూసెక్కుల నీరు అవుకు రిజార్వాయర్‌కు చేరుతోందని అది రేపటిలోగా 500 క్యూసెక్కులకు చేరే అవకాశాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఈ వర్షంతో శనగ తదితర మెట్ట రైతులు చేసే వాణిజ్య పంటలు పండించే రైతులకు సంతోషంగా కలిగింది. అదునులో వర్షం కురవడంతో మెట్ట రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.




నంద్యాల జిల్లా చిత్రం

# నంద్యాల బరిలో చంద్రబాబు?

- జిల్లాలో తీవ్ర రాజకీయ చర్చ
- అదే జరిగితే... 'బిగ్ ఫైట్' ఖాయం
- నాడు ఉప ఎన్నిక... నేడు సార్వత్రిక ఎన్నిక!
- చంద్రబాబు అరెస్ట్‌తో తెరపైకి 'నంద్యాల'
- జాతీయ స్థాయిలో నంద్యాలకు ప్రత్యేక గుర్తింపు



**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో నంద్యాల ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాల పునర్విభజనతో నంద్యాల జిల్లాగా మారింది. జాతీయ స్థాయిలో నంద్యాల గుర్తింపు తెచ్చుకుంది. సాక్ష్యాత్తు రాష్ట్రపతితోపపాటు దేశ ప్రధానిని అందించిన ఘనత నంద్యాలకు దక్కుతుంది. నంద్యాల జిల్లా నుంచి ముఖ్యమంత్రి గెలుపొందారు. తాజాగా టీడీ పీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తో మరోసారి నంద్యాల జాతీయ స్థాయిలో తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో నంద్యాల ఉప ఎన్నిక జాతీయ స్థాయిలో చర్చకు దారితీసిన విషయం పాఠకులకు విధితమే. అధికార ప్రతిపక్షాల అధినేతలు నంద్యాలలోనే మకాం వేసి ఎన్నికల్లో అభ్యర్థుల తరుపున నిలిచారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నంద్యాల నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం సాగుతుంది. జిల్లాలో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా కనిపిస్తుంది. అదే జరిగితే నంద్యాల జిల్లా కేంద్రంలో బిగ్ ఫైట్ ఖాయంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. నాడు ఉప ఎన్నిక అయితే నేడు సార్వత్రిక ఎన్నిక అంటూ ప్రచారం సాగుతుంది. నంద్యాల నుంచి చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్నారన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది. మిగతా 2లో



సమావేశంపై చర్చిస్తున్న టీడీపీ నేతలు

# నంద్యాల @ తెదేపా కార్యాచరణ

- నేడు నంద్యాలలో టీడీపీ పిఎసి కమిటి భేటీ
- భవిష్యత్ కార్యాచరణపై దిశ నిర్దేశం
- హాజరు కానున్న కమిటీ సభ్యులు
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నారా లోకేష్

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ కార్యాచరణ సాగనుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ అయిన నంద్యాల నుంచే తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తుంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీలోని ముఖ్య నేతలతో పొలిటికల్ యాక్షన్ కమిటిని రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు ఏర్పాటు చేశారు. చంద్రబాబు అరెస్ట్ అయిన ఆర్‌కె పంక్షన్ హాల్‌లో టీడీపీ పిఎసి సమా వేశం శనివారం జరుగనుంది. సమావేశంలో చంద్రబాబు అంశంతోపాటు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా మిగతా 2లో

## వైఎస్ఆర్ వాహన మిత్ర పథకంతో

# పేదలకు మేలు

- 8892 మందికి రూ.8 కోట్లు పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ వాహన మిత్ర పథకం కింద నంద్యాల జిల్లాలో 8892మంది లబ్ధిదారులకు రూ.8కోట్ల 89లక్షల 20వేలు పంపిణీ చేశామని కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలోని విద్యాధరపురం నుంచి వరుసగా ఐదో ఏడాది వైయస్సార్ వాహన మిత్ర పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2,75,931మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.275.93కోట్లు ఆర్థిక సాయాన్ని బటన్‌నొక్కి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లాల పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ మిగతా 2లో



చెక్కును అందజేస్తున్న దృశ్యం

## ఉరి వేసుకొని

# రైతు ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రైతు అనుమంత

**తుగ్గలి, మేజర్ న్యూస్ :** మండలంలోనే మారెళ్ళ గ్రామంలో యాపదిన్నె అనుమంతు(60) అనే రైతు అప్పుల బాధ భరించలేక తన ఇంటి వరండాలో శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన భార్య యాపదిన్నె లక్ష్మీదేవి తెలిపారు. యాపదిన్నె హనుమంతు అనే రైతు తనకున్న 4 ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ, అదనంగా మరో 10 ఎకరాలలో భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే గత కొంత కాలం నుండి పంటలు సాగు చేసేందుకు చేసిన అప్పులు ఎక్కువ కావడంతో వాటిని ఎలా తీర్చాలని మనోవేదనకు మిగతా 2లో

## వాహన డ్రైవర్లకు

# ప్రభుత్వం ఆసర

- వైఎస్ఆర్ వాహన మిత్ర 5వ విడత ఆర్థికసాయం జమ
- కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలుప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ, ట్యూబ్ వంటి వాహన డ్రైవలర్లు స్వయం ఉపాధి కల్పించుకుంటూ స్వశక్తి మీద కుటుంబాలను పోషించుకుంటున్నారని, వీరికి ఆసరగా ప్రభుత్వం వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ విద్యాధర నుంచి వాహన మిత్ర పథకం ద్వారా వాహన మిత్ర 5వ విడత ఆర్థిక సాయాన్ని సిఎం జగన్‌మోహన్ రెడ్డి బటన్ నొక్కి డబ్బులు మిగతా 2లో



సూర్య



# నంద్యాల @ తెదేపా కార్యాచరణ



ఎస్పీని కలసి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

(మొదటిపేజీ తరువాయి)

లోకేష్‌ను ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతి జరిగిందని నిందితునిగా పోలీసులు చేర్చడం సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగుదేశం పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నంద్యాలలో దిశ నిర్దేశం చేయనున్నారు. సమావేశానికి కమిటి సభ్యులు హాజరు కానున్నారు. ప్రత్యేక ఆకర్షణగా నందమూరి బాలకృష్ణ హాజరు అవుతున్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై జాతీయ స్థాయిలో పార్టీల ప్రతినిధులను కలిసేందుకు నారా లోకేష్ ఢిల్లీలో మకాం వేసిన విషయం పాఠకులకు విధితమే. నంద్యాలలో పిఏసి సమావేశానికి ఆయన వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా హాజరవుతారని టీడీపీ ముఖ్యనేతలు చెబుతున్నారు. పొలిటికల్ యాక్షన్ కమిటి ఏర్పడిన తర్వాత ఇప్పటికే విజయవాడ కేంద్రంగా ఒక సమావేశం జరిగింది. రెండవ సమావేశాన్ని నంద్యాలలో ఏర్పాటు చేశారు. చంద్రబాబు అరెస్ట్‌తో నంద్యాల పేరు మరోసారి జాతీయ స్థాయిలో చర్చకు కేంద్ర బిందువుగా మారిన నేపథ్యంలో పిఏసి సమావేశం ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న నంద్యాల జిల్లా కేంద్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించారు. బహిరంగ సభ అనంతరం ఆయన ఆర్‌కె పంక్షన్ హాల్‌లో బస చేశారు. 9న టీడీపీ ముఖ్య నేతలతో సమావేశంతోపాటు మైనార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే 9వ తేదీ ఉదయం 6 గంటలకు చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు నంద్యాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొని వెళ్ళారు. చంద్రబాబు అరెస్ట్‌తో నంద్యాల పేరు జాతీయ స్థాయిలో మరోసారి మారుమ్రోగింది. కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు తనయుడు నారా లోకేష్ చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా మద్దతును కూడగట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. గత కొద్దిరోజుల నుంచి ఆయన ఢిల్లీలో మకాం వేశారు.



సమావేశంపై చర్చిస్తున్న టీడీపీ నేతలు

టీడీపీ పార్లమెంట్ సభ్యులతో రాష్ట్రపతిని కలసి చంద్రబాబు అంశాన్ని వివరించారు. టీడీపీలోని ఇద్దరు ముఖ్య నేతలైన చంద్రబాబు, నారా లోకేష్‌లు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంతో చంద్రబాబు ఆదేశాల మేరకు టీడీపీ పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటిని ఏర్పాటు చేసింది. కమిటి సభ్యులుగా ఎనమల రామకృష్ణుడు, అచ్చెం నాయుడు, అయ్యన్న పాత్రుడు, షరీఫ్, పైయావుల కేశవ్, నందమూరి బాలకృష్ణ, నిమ్మల రామానాయుడు, నక్క ఆనంద్‌బాబు, కాల్వ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర, బిసి జనార్ధన్‌రెడ్డి, వంగలపూడి అనిత, బీద రవిచంద్రయాదవ్, నారా లోకేష్‌లు ఉన్నారు. నంద్యాలలో జరుగనున్న రెండవ పిఏసి సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. ప్రభుత్వం పలు కేసులను తెరపైకి తీసుకొని రావడంతోపాటు నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్‌కు పిటి వారంట్లు జారీ చేస్తున్నారు. నారా లోకేష్‌ను ఇన్నర్ రింగ్ రోడ్డులో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. నారా లోకేష్, చంద్రబాబు నాయుడు అరెస్ట్ సమయంలో బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సాగుతుండగా అక్కడే ఆపి వేసి విజయవాడకు చేరుకున్నారు. తాజాగా లోకేష్ రాజోలి నుంచి పాదయాత్ర పునఃప్రారంభం అవుతుందని టీడీపీ అధిష్టానం ప్రకటించింది. పిటి వారంట్లతోపాటు ఇన్నర్ రింగ్ రోడ్డులో లోకేష్ పేరు ప్రభుత్వం చేర్చడంతో వీటన్నింటిపై న్యాయపరంగా ఎదుర్కోవాల్సి ఉండటంతో పాదయాత్ర వాయిదా పడింది. ఈ క్రమంలో నంద్యాలలో పిఏసి సమావేశంలో కమిటి సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమావేశంలో టీడీపీ అధిష్టానం కీలక నిర్ణయాలను తీసుకునే అవకాశాలు లేకపోలేదు. మొత్తం మీద చంద్రబాబు అరెస్ట్ అయిన నంద్యాల కేంద్రంగా టీడీపీ అధిష్టానం సార్వత్రిక ఎన్నికల శంఖారావాన్ని పూరించడం ఖాయంగా కనిపిస్తుంది. పిఏసి సమావేశం అనుమతి కోసం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు.

## ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)



ఆత్మహత్య చేసుకున్న రైతు హనుమంతు మృతి దేహం

గుర్రై తన ఇంటిలోనే వరండాలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంటిలో ఉన్నవారు ఉదయాన్నే తలుపులు తెరుచుకొని బయటకు రావడంతో వరండాలో ఉరివేసుకొన్న హనుమంతు మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బోరన విలిపిస్తూ తమ ఆవేదనను వెలగెక్కారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు బ్యాంకులో రూ 2.40 లక్షల అప్పు, ఇతర ప్రైవేటు వ్యక్తుల వద్ద మరో రూ.8 లక్షలు అప్పు ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతదేహానికి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టర్ నిర్వహించి మారెళ్ళలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయంపై మృతుని భార్య యాపదిన్నె లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

## వాహన డ్రైవర్లకు ప్రభుత్వం ఆసర

(మొదటిపేజీ తరువాయి)

జమ చేశారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్,ఎంపి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు చంద్రశేఖర్, రవాణా శాఖ డిటిసి శ్రీధర్, ఆర్‌డిఓ ఎస్. రమేష్‌పాల్గొనానరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12474 మంది లబ్దిదారులకు 12.47 కోట్లు జమ చేశారన్నారు. వాహన డ్రైవర్లు కొన్ని అనుమతి పత్రాలు లేని కారణంగా చలానాలు కట్టే పరిస్థితి రాకూడదని వాహన మిత్ర పథకాన్నికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అనరతం లబ్దిధారులకు మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో కార్పొరేట్ సత్యనారాయణమ్మ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యకాస సంఘం రాష్ట్ర నాయకులకు సన్మానం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులుగా ఎంపికైన కాకా భూపేష్,జిల్లా నాయకులు రంగన్నలకు ఆలూరు మండల కార్మిక సమితి తరపున శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్లలో జరిగిన రాష్ట్ర మహా సభలలో ప్రధాన కార్యదర్శి గా ఆవుల శేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నబీరసూల్,కృష్ణ లు ఎంపికయ్యారన్నారు.జిల్లా నుండి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం లో సభ్యులుగా పదవులు పొందడం గర్వకారణం అన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాష,రామాంజనేయులు కార్మికులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది గ్రామంలో నేటి నుంచి జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనందేకు వచ్చిన ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల క్రీడాకారులకు దుస్తులను అందజేశారు. శుక్రవారం మహానందిలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, క్రీడల రాష్ట్ర ముఖ్య పోషకులు చెన్నపు రెడ్డి, జిల్లా సెక్రటరీ బాబులు ఈ క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. వాసగిరి రత్నమ్మ సేవా సమితి క్రీడాకారులకు దుస్తులను అందజేశారని అన్నారు. క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు రావాలని క్రీడకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శరబారెడ్డి, పిఈటిలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ వాహన మిత్ర పథకంతో

## పేదలకు మేలు

(మొదటిపేజీ తరువాయి)



సలహాదారుడు హబీబుల్లా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత, జిల్లా రవాణా అధికారి శివారెడ్డిలు వీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆటో, ట్యాక్సీ, ఎండియూ ఆపరేటర్లు, మాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటూ వారు సకాలంలో ఇన్సూరెన్స్, అవసరమైన రిపేర్లు చేయించుకొనేందుకు వైయస్సార్ వాహన మిత్ర పథకం కింద వరుసగా ఐదో ఏడాది మొత్తం 8,892మంది లబ్ధిదారులకు కంప్యూటర్ బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 1194లబ్ధిదారులకు రూ.కోటి 19లక్షల 40వేలు, బనగానపల్లెలో 1074మంది లబ్ధిదారులకు రూ.కోటి 7లక్షల 40వేలు, డోన్‌లో 1221 లబ్ధిదారులకు రూ.కోటి 22లక్షల 10వేలు, నందికొట్కూరులో 1565మందికి రూ.కోటి 56లక్షల 50వేలు, నంద్యాలలో 1862మందికి రూ.కోటి 86లక్షల 20వేలు, పాణ్యంలో 554మందికి రూ.55లక్షల 40వేలు, శ్రీశైలంలో 1422మ oదికి రూ.కోటి 42లక్షల 20వేలు మొత్తం రూ.8కోట్ల 89లక్షల 20వేలు జమచేశామన్నారు. పాపిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఆటో, ట్యాక్సీ, ఇతర డ్రైవర్లకు ప్రతి ఏడాది రూ.10వేలు ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. ఎంపీ మాట్లాడుతూ సొంత వాహనం ఉన్న వారికి ప్రతి సంవత్సరం రూ.10వేలు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం మెగా చెక్కును పంపిణీ చేశారు.

# నంద్యాల బరిలో చంద్రబాబు?

(మొదటిపేజీ తరువాయి)



నంద్యాల జాతీయ స్థాయిలో మరోసారి తెర పైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నంద్యాల నుంచి సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు పోటీ చేస్తారన్న ప్రచారం సాగుతుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును సిఐడి పోలీసులు నంద్యాలలో అరెస్ట్ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఎక్కడయితే అరెస్ట్ చేశారో అక్కడి నుంచే బరిలో దిగే ఆలోచన చంద్రబాబు మదిలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. తెదేపాకు కంచు కోట అయిన నంద్యాల వైఎస్సార్ హాయాంలో కాంగ్రెస్, జగన్ హాయాంలో వైసీపీ నంద్యాల ఉప ఎన్నిక మినహా పాగా వేశాయి. నంద్యాల ఇన్‌చార్జిగా భూమా బ్రహ్మానందరెడ్డి ఉన్నారు. టీడీపీలో ఫ్లోర్ లీడర్ ఫరూక్‌తోపాటు ఏవి సుబ్బారెడ్డి నంద్యాల టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. నంద్యాల పర్యటనకు వచ్చిన చంద్రబాబు టిక్కెట్ విషయాన్ని తనకు వదిలి పెట్టాలని సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో ప్రకటించిన విషయం పాఠకులకు విధితమే. ఇక పోతే బాబు ష్యూరిటి భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న నంద్యాల జిల్లా కేంద్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పర్యటించారు. బహిరంగ సభ అనంతరం ఆయన ఆర్‌కె పంక్షన్ హాల్‌లో బస చేశారు. 9న టీడీపీ ముఖ్య నేతలతో సమావేశంతోపాటు మైనార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే 9వ తేదీ ఉదయం 6 గంటలకు చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు నంద్యాలలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొని వెళ్ళారు. చంద్రబాబు అరెస్ట్‌తో నంద్యాల పేరు జాతీయ స్థాయిలో మరోసారి మారుమ్రోగింది. కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ అంశంపై జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టేందుకు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీలో మకాం వేశారు. ఇద్దరు ముఖ్య నేతలు అందుబాటులో లేకపోవడంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ పొలిటికల్ యాక్షన్ కమిటిని నియమించింది. 14 మంది సభ్యులతో కూడిన పిఏసి కమిటి ఇప్పటికే విజయవాడలో ఒకసారి సమావేశం కాగా రెండవ సమావేశం శనివారం నంద్యాలలో చంద్రబాబు అరెస్ట్ అయిన ఆర్‌కె పంక్షన్ హాల్ ప్రాంగణంలోనే ఏర్పాటు చేశారు. మరో కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీని ఢీ కొట్టేందుకు ప్రతిపక్ష టీడీపీ అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. ఈ క్రమంలో చంద్రబాబు అరెస్ట్ టీడీపీకి పెద్ద ఎదురు దెబ్బగా మారింది. చంద్రబాబు అరెస్ట్ అక్రమమంటూ టీడీపీ శ్రేణులు నిరసన గళాన్ని వినిపిస్తున్నాయి. ప్రతి నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ క్రమంలో పిఏసి సమావేశంలో టీడీపీ భవిష్యత్ కార్యాచరణ చర్చించేందుకు కమిటి భేటి అవుతుంది. చంద్రబాబును నంద్యాల నుంచి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది అన్న దానిపై పార్టీలో చర్చ సాగుతుంది. నంద్యాల ఉప ఎన్నికలను అధికార ప్రతిపక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి. అప్పటి ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి నంద్యాలలో 14 రోజుల పాటు మకాం వేసి అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తరుపున విస్తృతంగా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు నంద్యాల నుంచే పాలన సాగిస్తూ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరుపున ప్రచారం సాగించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నంద్యాలలోనే అరెస్ట్ కావడంతో నంద్యాల నుంచి పోటీ చేసి అధికార పక్షంతో ప్రతిపక్ష హోదాలో ఢీ కొట్టేందుకు చంద్రబాబు మదిలో ఒక ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద అదే జరిగితే మరో బిగ్ ఫైట్‌కు నంద్యాల కేంద్రం కానుంది.

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న పవన్ రెడ్డి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలచెరువు మజరా గ్రామమైన మూడురాళ్ళపల్లె గ్రామానికి చెందిన బి.టెక్ విద్యార్థి పవన్ రెడ్డి 3వ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ గ్రాప్లింగ్ సినియర్ పోటీలలో పాల్గోని బంగారు పథకాన్ని సాధించాడు. వివరాల్లోకి వెళితే మూడు రాళ్ళపల్లె గ్రామానికి చెందిన రైతు సుదర్శన్రెడ్డి కుమారుడు పవన్రెడ్డి రాజంపేటలోని అన్నమాచార్య ఇంజనీరింగు కళాశాలలో సివిల్ బ్రాంచ్ చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నాడు. రెజ్లింగ్ గ్రాంగ్లో మొదటి నుండి అత్యంత ప్రతిభ కనబరుస్తు గ్రాప్లింగ్ కమిటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్-2021లో తిరుపతిలో నిర్వహించిన పోటీలలో గోల్డ్ మేడల్, జాతీయ గ్రాప్లింగ్ కమిటి 2022లో ఉత్తరప్రదేశ్లోని గౌండా జిల్లాలో నిర్వహించిన 50 కేజిల విభాగంలో పాల్గోని గోల్డ్ మెడల్ సాధించగా, 2022లో తిరుపతిలో జరిగిన రెజ్లింగ్ గ్రాప్లింగ్ పోటీలలో రజత పతకాన్ని గెలుపోందాడు. ఈ ఏడాది 2023లో ఈ నెల 23, 24 తేదిలలో విశాఖ జిల్లా, మధురవాడలోని చంద్రపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గ్రాప్లింగ్ కమిటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ ఎపి స్టేట్ జూని యర్ మరియు సినియర్ రాప్టింగ్ మరియు ప్రెస్టిలింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో సినియర్ విభాగంలో పాల్గోని ఇద్దరు ప్రత్యర్థులతో తలబడి బంగారు పథకాన్ని గెలుపొందినట్లు పవన్ రెడ్డి తెలిపాడు. ఈ పోటీల్లో గెలుపొందిన పవన్రెడ్డికి నిర్వాహక అసోసియేషన్ సభ్యులు గోల్డ్ మేడలు, ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు.

# రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయాలి..ఏఓ ఆర్.అక్బర్‌బాషా



మహిళా రైతులకు ఈకేవైసి చేయిస్తున్న ఏఓ ఆర్.అక్బర్‌భాష

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండలంలోని రైతుల ందరూ తప్పనిసరిగా ఈ కేవైసి చేయించుకో వాలని, లేనిపక్షంలో ప్రభుత్వం నుండి మం జూరయ్యే సంక్షేమ పథకాలు, వైయస్ఆర్ రైతుభరోసా వంటి పథకాలకు అనర్హులౌతార ని మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్. అక్బర్‌భాష పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూదేపల్లి, రత్నపల్లి, లక్ష్మినగరం గ్రామాలలోని రైతు భరోసా కేంద్రం నందు రైతులతో ఈకేవైసి చేయించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఈకేవైసి నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయ రాయితీ పథకాలైన పంటనష్టపరిహారం, ఉచి త పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతుధరపై దిగుబడుల అమ్మకాలు, వైయస్ఆర్ రైతుభరోసా వంటి సంక్షేమ పథకాలకు రైతులు అర్హత పొందుతారన్నారు. అదేవిధంగా దూర ప్రాంతాలలో ఉన్న రైతులు రైతుభరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఓటిపి ద్వారా కూడా నమోదు చేయించు కోవాలన్నారు. ఈకేవైసి నమోదుకు ఈనెల 30వ తేది గడువు ముగుస్తుందన్నారు. కావున రైతులు వారివారి పరిధిలో ఉన్న రైతుభరోసా కేంద్రాలలో ఈకేవైసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలి

**ఎంపిడిఓ శ్రీనివాసరావు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య యోగ క్షేమాలను దృష్టిలో ఉం చుకొని వైద్య పరీక్షల కొరకు నేరుగా ప్రజల వద్దకు వైద్యులను పంపించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల ఆరో గ్య విషయాలను తెలుసుకోవడం జరుగుతుం దని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు. శుక్ర వారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేది శనివారం స్థానిక బాలుర హైస్కూల్ నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. అదేవిధంగా రామ ళ్ళకోట పిహెచ్‌సి ఆధ్వర్యంలో వెల్దుర్తి సచివా లయం-1, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు నిర్వహి ంచే ఈ క్యాంప్‌లో రామళ్ళకోట, గోవర్ధనగిరి పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ప్రతిభ, డాక్టర్‌నవీన్‌కుమార్, స్పెషలిస్ట్ డాక్టర్ పవన్‌తేజ, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కర్నూలు రెయిన్‌బో ఆసుపత్రి డాక్టర్ వెంకటమహేష్ నాయక్‌లు అందుబాటులో ఉంటారన్నారు. ఈ జగనన్న సురక్ష క్యాంపులలో 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నారు. ఎవ్వరికైనా శస్త్రచికిత్సలు అవసరం అయిన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అందించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఈ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీసుధ సిబియస్‌ఈ విద్యార్థులు



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

**డోన్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల కు పట్టణంలోని శ్రీసుధ(సిబియస్ఇ) స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు గౌరవ డైరెక్టర సుదర్శన్ తెలిపారు. శుక్రవారం స్కూల్ నందు ఎంపికైన 8 విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28వ తేదిన నంద్యాల జిల్లాలోని ఎస్‌పిజి హైస్కూల్ నందు జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో మా స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకా వడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన 8 మంది విద్యార్థు లు అక్టోబర్ 12, 13వ తేదిలలో గుంటూరు జిల్లాలోని తెనాలిలో జరిగే రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు లికిత, అశ్విని, అనుష, గాయత్రి, శివరాముడు, శివప్రసాద్, ఇషాంత్, ప్రేమ్‌కుమార్ విద్యార్థులు ఎంపికైయ్యారన్నారు. విద్యార్థులు ప్రతిభను కనబరిచేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు నజీర్‌బాషా, మహబూబ్‌భాషా, సురేష్, శివ, అరుణలను అభినందించారు. విద్యార్థు లను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్ అహ్మద్‌నవాజ్, వైస్ ప్రిన్సిపాల్ రంజన్, కో ఆర్డినేటర్ పెద్దయ్య, స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# మహిళలకు న్యాయం చేయలేని సీఎం, మహిళా హోంమంత్రి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :**

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టుకు నిరసనగా, ఇంటింటికెళ్ళి సంతకాల సేకరణ చేస్తూ, ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని మాజీ టీడీపీ ఇంచార్జీ ఆది కృష్ణమ్మ పేర్కొ న్నారు. శుక్రవారం మండల పరిధిలోని సాదాపురం గ్రామ పరిధిలో వైపిఆర్ కాలనీలో కృష్ణమ్మ సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, సీఎం జగన్ రెడ్డి దిశా చట్టం ఎక్కడ ఉందని, ఆడ బిడ్డకు అన్యాయం జరిగితే అర సెకండ్‌లోనే మా దిశా చట్టం వస్తుందని బీరాలు పలికిన ఓ జగన్ రెడ్డి సంఘటన జరిగి రోజులు గడుస్తున్నా, దిశా చట్టం రాలేదు ఎందుకు? నేరస్తులు నీకు కావాల్సి వాళ్ళ? భవ్యశ్రీ మృతికి కారకులైన నింధితులను కఠినంగా శిక్షించాలని, భవ్యశ్రీకి న్యా యం చేయాలని సీఎం జగన్‌రెడ్డి ఈ కేసుపై విచారణ చేపట్టి, నింధితులను కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు లు దీన్ని న్యాయం పద్దతిగా విచారణ చేయాలని, అన్యాయం జరిగిన భవ్యశ్రీకి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని, మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం ఉంటే ఎంత, పోతే ఎంత అన్నారు. వైసీపీ ప్రభు త్వంలో ఎంతోమంది మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. పేరుకు చట్టాలున్నా మహిళా హోంమంత్రి ఉన్న అక్క చెల్లెమ్మలకు న్యాయం చేయలేకున్నా, మహిళల శాపనార్ధలు, వారి కుటుంబ ఆక్రోదనలు జగన్ ప్రభుత్వం తూడ్చుకొని పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, సాదీక్ వలి, రాజశేఖర్, లోకేష్, రాజేశ్వరి, మండిగిరి బాబు రావు, నాగేంద్ర, ధణాపురం నాగిరెడ్డి, వేమన్న, పెద్దతుంబళం శ్రీనివాస్, నరసప్ప, భరత్ కుమార్, వీరేష్, పులికొండ, కోళ్లప్ప, మండిగిరి లక్ష్మీకాంతరెడ్డి, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# బైకును ఢీకొన్న ప్రైవేటు అంబులెన్స్ .. వ్యక్తి మృతి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రైవేటు అంబులెన్స్ మోటార్ సైకిల్‌ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మరణించారు. వివరాలు కెళ్తే మండలంలోని ఎస్. లింగందిన్నె గ్రామానికి చెందిన నల్లజాని నారాయణ హెూటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం తన హెూటల్ దగ్గర నుండి కేసీ కెనాల్ వద్దకు మోటర్ సైకిల్ పై వెళ్తుండగా మలుపు వద్ద ప్రైవేట్ అంబులెన్స్ వేగంగా వస్తూ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బైక్ పై ఉన్న నారాయణ అక్కడి అక్కడే మరణించారు. ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



రైతు (ఫైల్‌ఫోటో)

**మిడుతూరు,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని సుంకేసుల గ్రామ ంలో అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానికులు కుటుంబ సభ్యు లు తెలిపిన వివరాలమేరకు సుంకేసుల గ్రామానికి చెందిన కుమ్మరి స్వామన్న 57 తన సొంత పొలం రెండు ఎకరాలు తో పాటు మరికొంతపొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తూవున్నా డు. గత రెండు సంవత్సరాల నుంచి పంట చేతికిందకపోవడం తో ఈ సంవ త్సరము వర్షాభావ పరిస్థితి సరిగా లేకపోవడంతో అప్పుల బాధతో మరియు వడ్డీలు అధిక మవడంతో కుటుంబ పోషణ అప్పు 11 లక్షల పైగా ఉండడంతో మన స్థాపనకు గురై ఆత్మ హత్య గురువారం చేసుకోవ డంతో కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. ఆయన కు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కార్లు ఢీ.. ఒకరు మృతి



మృతి చెందిన శ్రీను

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఈ మేరకు ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల మేరకు ఓర్వకల్లు మండల పరిధిలోని పవర్ ప్రాజెక్టులో పని చేయుటకు వెస్ట్ గోదావరి జిల్లా లింగాపాలెం చెందిన అన్నవరపు శ్రీకాంత్, ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన అబ్దు ల్లా, ఓర్వకల్లుకు చెందిన లంక శ్రీనులు, శకునాల గ్రామానికి చెందిన వెంకటనాయుడులు బొలె రో కారులో డ్యూటీకి వెళ్తుండగా మండల పరిధిలోని తిప్పాయపల్ల క్రాస్ రోడ్డు దాటిన తరువాత ముందుగా వెళ్తున్న లారీ బ్రేక్ సడన్‌గా వేయగా బొలెరో డ్రైవర్ వెంకటనాయుడు కారును అదుపు చేయలేక లారీని ఢీకొని డివైడర్‌ను ఢీకొనడంతో వాహనం రోడ్డు పై బోల్తా పడింది. వెనుక నుంచి వస్తున్న మరొక కారు బొలలేరో వాహనాన్ని ఢీకొనగా బొలెరో వాహనంలో ఉన్న వారికి గాయాల వ్వగా ఓర్వకల్లుకు చెందిన లంక శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నీటి సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం..!

**2వ వార్డు కౌన్సిలర్ సురేష్**



ట్యాంకును శుభ్రం చేసేందుకు కౌన్సిలర్ పడుతున్న తిప్పలు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి నేతృత్వంలో వార్డు ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలె త్తకుండా, నీటి సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని 2వ వార్డు కౌన్సిలర్ ఏవీ. సురేష్ పేర్కొ న్నారు. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు బావాజీ పేట 01లోశుక్రవారం మునిసిపల్ సిబ్బందితో కలిసి ఆయన 10 ట్యాంకులను లోపల, బయట మొత్తం బ్లీచింగ్ పౌడ ర్ చల్లి శుభ్రం చేయించారు. అలాగే స్థానిక చౌదరి బావిలో కూడా పిచ్చి మొక్కలను ఏరివేశారు. చెత్తా చెదారాన్ని తీసివేసి క్లీన్ చేయించారు. వార్డు సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపిన స్థానిక ఎమ్మెల్యేకు, మున్సిపల్ చైర్ పర్సన్ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డిలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ సురేష్ నీటి ట్యాంకులను శుభ్రం చేయించడంతో ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్ శాశ్వత భూ హక్కు పథక కార్యక్రమం



రైతులతో మాట్లాడుతున్న తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** కొలిమిగుండ్ల మండల కేంద్రమైన బి. తాడిపత్రి గ్రామం నందు వైఎస్ఆర్ జగనన్న భూ శాశ్వత హక్కు పథకం కార్యక్రమాన్ని నిర్వహించి తహశీల్దార్ ధోని అల్‌ఫ్రె డ్ అనంతరం ఆయన మాట్లాడుతూ బి తాడిపత్రి గ్రామం నందు రీ సర్వే పూర్తి చేస్తున్నందున భూ హక్కుదారులకు గ్రామ ప్రజలకు , రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వొ ప్రసాద రెడ్డి, వి.ఆర్.వొ ప్రభాకర్, రెవెన్యూ, గ్రామ పంచాయితీ , సచివాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 30 | సెప్టెంబరు 2023

# కాంగ్రెస్‌పార్టీకి నష్టం చేసే హర్షకుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..



మాట్లాడుతున్న నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే హర్ష కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం నంద్యాల పార్లమెంటు డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు మరియు ఏఐసీసీ మెంబర్ లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ గురువారం రాజమండ్రిలో హర్షకుమార్ విలేఖరుల సమావేశంలో చంద్రబాబుకూ,టిడిపికి అనుకూలంగా మాట్లాడటమే కాకుండా.. టీడీపీ కోసం పాకులాడుతున్నట్టు అనిపించిందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా. కే.వి.పి రామచంద్ర రావు ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పైన,సి డబ్ల్యు సి సభ్యులు రఘువీరారెడ్డి పైన తప్పుడు ఆరోపణలు చేశారని హర్షకుమార్ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హర్షకుమార్ పైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.హర్షకుమార్ 2013 నుండి కాంగ్రెస్ పార్టీలో లేదని2014 ఎన్నికల సమయంలో..2019 ఎన్నికల సమయంలో.. కాంగ్రెస్‌లో లేని వ్యక్తి హర్షకుమార్ అని అన్నారు. 2014లో అప్పుడు బొత్స,2019లో రఘువీర రెడ్డి పిసిసి అధ్యక్షులుగా టికెట్ల ఇచ్చారని,కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి టికెట్లుఇచ్చారని,అప్పుడు పార్టీలో లేని హర్షకుమార్.. ఆనాటి టికెట్ల విషయం మాట్లాడటం అంటే అతని మనసిన స్థితి సరిగా లేదని అనుకోవాల్సి వస్తోందన్నారు.ఎంతో మంది ఇతర పార్టీలకు వెళ్ళినా డా.కేవిపి ,రుద్రరాజు రఘువీరా రెడ్డి పార్టీలో నే ఉంటూ పార్టీ కోసం.ఎంతో శ్రమించారని తెలిపారు.పార్టీ కష్ట కాలంలో పనిచేసినందుకు గుర్తించి..రుద్రరాజు కి పిసిసి పదవి రఘువీరా రెడ్డి కి అత్యున్నత సిడబ్ల్యు సి సభ్యునిగా నియమించిందన్నారు.హర్షకుమార్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలని అన్నారు. అసూయతో ద్వేషంతో సీనియర్ నాయకులపైన. పిసిసి అధ్యక్షుడు పైనా విమర్శలు చేసి ఉనికిలో ఉండడం హర్షకుమార్‌కి ఒక అలవాటుగా మారిందన్నారు.2014లో చెప్పుల పార్టీలో పోటీ చేసాడని,మొత్తం పార్లమెంటులో ఇతనికి 9వేల ఓట్లు వచ్చాయన్నారు.2018లో.. టీడీపీ లో జాయిన్ అయ్యి..చంద్రబాబు కాళ్ళు మొక్కిన వ్యక్తి హర్షకుమార్ అని విమర్శించారు.ఇప్పుడు కూడా టీడీపీ వైపు జనసెన వైపు హర్షకుమార్‌చూస్తున్నాడని తెలిపారు..చివరకు వైఎస్ఆర్సీపీ లోకి వెళ్ళడానికి కూడా కొడుకుతో హర్షకుమార్ రాయబారం జరిపారన్నరు.తన స్వార్థం కోసం ఎంతకైనా హర్షకుమార్ దిగజారుతాడని విమర్శించారు.2021లో కాంగ్రెస్‌లో జాయిన్ అయిన హర్షకుమార్‌కి పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మెన్ పదవి ఇచ్చి గౌరవించిందని కానీ ఆ రోజే తన పదవికి రాజీనామా చేశాడన్నారు.ఇప్పటి వరకూ.. ఒక్క కార్యకర్తను కూడా కాంగ్రెస్‌లో హర్ష కుమార్ చేర్పించ లేదని అన్నారు.హర్షకుమార్ బ్లాక్ మెయిల్ రాజకీయాలు,వ్యక్తిగత స్వార్థ రాజకీయాలు మానుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హర్షకుమార్ పై కాంగ్రెస్ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.హర్షకుమార్.. టిడిపి లోకి వెళ్ళలనుకుంటే వెళ్లిపోవచ్చు.కానీ పిసిసి అధ్యక్షుడుని విమర్శిస్తే కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు ఊరుకోమనిలక్ష్మీ నరసింహ యాదవ్ హెచ్చరించారు.

# ప్రభుత్వ వైద్యశాలకు 40 దుప్పట్లు అందజేత



వైద్యశాల సిబ్బందికి దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కీ.శే. ఎలికంటి సుబ్బయ్య 43వ వర్ధంతి సందర్భంగా బౌద్ధ రామ సేవా సమితి పడకండ్ల వారి ఆధ్వర్యంలో వీరి కుమారులు జ్ఞాపకార్థం మన ఆళ్లగడ్డ గవర్నమెంట్ హాస్పిటల్ నందు 40 దుప్పట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డా. సుజాత, హాస్పిటల్ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దామోదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వజ్రాలు, మురార్జీ,గోపాల్,మార్కండేయ,నారాయణ,హరినాథ్,మద్దిలేటి,నాగేషు, పుల్లయ్య, నాగరాజు, రామసుబ్బయ్య, రుద్రమూర్తి, నారమ్మ, నారాయణమ్మ, బౌద్ధ రామ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి సాదర ఆహ్వానం



**బనగానపల్లె,మేజర్‌న్యూస్ :** నంద్యాలలో పట్టణంలో జరుగబోయే పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశం సందర్భంగా హాజరు కావడానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగృహానికి విచ్చేశారు.ఈ సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీజనార్ధన్‌రెడ్డి ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో బిసి జనార్ధన్‌రెడ్డి వెంట కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి ఉన్నారు.

# 17వ రోజు కొనసాగిన రిలే నిరాహారదీక్ష



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడితో పట్టణ టీడీపీ నాయకులు

**బనగానపల్లె మేజర్, న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బనగా నపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని టీడీపీ కార్యాల యం నందు రిలేనిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 17వ రోజు శుక్రవారంనాడు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జిల ఆధ్వర్యంలో నిరాహారదీక్షను కొనసాగించడం జరిగింది. బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేముసైతం అంటూ వారు దీక్షలో పాల్గొన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు ,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి దీక్షకు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొని వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

# గుండె సమస్యలపై నిర్లక్ష్యం వద్దు..

- వరల్డ్ హార్టుడే ను పురస్కరించుకొని 2కె రన్
- హాజరైన ప్రజాప్రతినిధులు
- జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు





**కర్నూలు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మన గుండెను పదిలంగా చూసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని, గుండె సమస్యలపై ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేయవద్దని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ అన్నారు. వరల్డ్ హార్ట్‌డేను పురస్కరించుకుని కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రి సిబ్బంది 2కె రన్ నిర్వహించారు. ఇందులో కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్, వైసిపి వైద్య విభాగ జనరల్ సెక్రెటరి ఆదిమూలపు సతీష్, 17వ వార్డు కార్పొరేటర్ కైపా పద్మలతారెడ్డి, కెవి.ఎస్ఆర్ విద్యా సంస్థల ఛైర్మెన్ కె.వి. సుబ్బారెడ్డి, కిమ్స్ ఆస్పత్రి సిఇఓ డాక్టర్ సునీల్ సేపూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ విహార్ సర్కిల్ నుంచి నడక ప్రారంభమై కర్నూలు కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మారుతున్న జీవన సైలికి తగ్గ ట్లు మన ఆహార అలవాట్లు మార్చు కోవాలని సూచించారు. మన కోసం నిరంతరం పని చేస్తున్న గుండె కోసం మనం ప్రతి రోజు కొంత సేపు చురుకైన నడక, వ్యాయామం చేయాలనానరు. అనంతరం కలెక్టరేట్ లోని సమాచార భవనంలో ఐఎన్‌పిఆర్ డిడి.కె. జయమ్మ సహకారంతో జర్నలిస్టుల కోసం ఉచిత గుండె పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో కిమ్స్ గుండె వైద్యులు డాక్టర్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. అనంతరం విలేకరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.కిమ్స్ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై కౌన్సిల్ సమావేశం రసాభాస..!

**వార్డులో అధికారులే రాజకీయం చేస్తున్నారు..**

**మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదని టీడీపీ సభ్యుల బైఠాయింపు..**

**అసత్యాలు మాట్లాడితే అవకాశం ఇవ్వం-వైస్ ఛైర్మన్**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి పనుల్లో చర్చ పై ప్రతిపక్ష, అధికార పక్ష కౌన్సిలర్ల మధ్య రసాభాస జరిగింది. శుక్రవారం ఎమ్మిగనూరు మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కె.ఎస్ రఘు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ముందుగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని శిల్ప ఎస్టేట్ గల అర్బన్ హెల్త్ సెంటర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి నలుగురు ఎంబిబిఎస్ వైద్యులతో పాటు ఇద్దరు స్పెషలైజేషన్ కలిగిన పీజీ డాక్టర్లు కూడా ఉంటారని తెలిపారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి గృహంలోని ప్రతి వ్యక్తిని ఆరోగ్యాన్ని పరీక్షించి ప్రధానంగా బిపి, షుగర్ మలేరియా , డెంగ్యూ, కిడ్నీ సంబంధం గుండె సంబంధం వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైతే ఆపరేషన్ కూడా ఆరోగ్యశ్రీ ద్వారా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు అని తెలిపారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం అజెండాలోని 50 అంశాలతో పాటు టేబుల్ అజెండాను కూడా ఆమోదించారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు చుట్టుపక్కల ప్రాంతాలైన నందవరం గోనెగండ్ల మంత్రాలయం తదితర ప్రాంతాల నుండి నిత్యం పట్టడానికి ప్రజలు వస్తూపోతుండడంతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడకూడదన్న లక్ష్యంతో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోనెగండ్ల ఆదోని బైపాస్ రోడ్ లో అన్నమయ్య సర్కిల్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీటీ రోడ్లను కూడా రూ. నాలుగు కోట్ల 95 లక్షలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ తన వార్డులో తన ప్రమేయం లేకుండానే అధికారులు రాజకీయాలు చేస్తున్నారని, గతంలో కేవలం వైస్ ఛైర్మన్ మాత్రమే జోక్యం చేసుకునేవారని ప్రస్తుతం అధికారులు కూడా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన వార్డులో పనులను చేపట్టడం అది కాక జనవాసాలు లేని ప్రాంతంలో శిల్ప హాస్పిటల్ కు రోడ్డు వేయడంపై ఆయన మండిపడ్డారు.

**కనీస సౌకర్యాలు లేక వృధాగా టిడ్కో గృహాలు - ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నారు..! - టీడీపీ ఫ్లోర్ లీడర్ దయాసాగర్ :**



మున్సిపల్ కార్యాలయం బయట బైఠాయించిన టీడీపీ కౌన్సిలర్లు

టిడ్కో గృహాలకు సౌకర్యాలు లేక ఆ గృహాల్లో ప్రజలు నివాసం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం లేదన్నారు. తాగునీటి ట్యాంకు దాదాపు నాలుగు ఏళ్లు పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అలాగే 14 ఆర్థిక సంఘం నిధులను సకాలంలో ఖర్చు చేయకపోవడంతో కొన్ని పనులకు సాధారణ నిధుల నుండి చెల్లించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మాదిరిగా 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చి దాదాపుగా మూడు సంవత్సరాలుగా వస్తున్న పనులు త్వరగా చేపట్టడం లేదని, పట్టణంలోని వెంకట సాయి దేవాలయం వెనుక వంక పోరంబోకు స్థలాన్ని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారులు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అందుకుగాను అధికార పార్టీ నాయకులకు ముడుపులు చెల్లించారని ఆరోపించారు. అంతేకాకుండా పట్టణంలో ఎద్దుల మార్కెట్ సమీపంలో ప్రెస్ క్లబ్ కేటాయించిన స్థలాన్ని కూడా ఆక్రమించారని అలాగే జామియా మసీద్ కోసం మాజీ ఎమ్మెల్యే బీవీ 15 లక్షల రూపాయలను విడుదల చేయించి చెక్కు అందిస్తే ఆ నిధులు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. ఇక మైనార్టీ కాలనీకి రోడ్డు వేయడంలో పూర్తిగా అధికార పార్టీ విఫలమైందని ఎద్దేవా చేశారు. ఈ విషయాలను ఎక్కడ ప్రశ్నిస్తానని తాను మాట్లాడేందుకు కౌన్సిల్లో అవకాశం ఇవ్వలేదన్నారు. తాను మాట్లాడే సమయంలో వైస్ ఛైర్మన్, కౌన్సిల్ సభ్యులు అడ్డు తగలడంతో కౌన్సిలర్ దయాసాగర్, రామదాసు గౌడ్లు నేలపై బైఠాయించారు. కౌన్సిల్లో ప్రతిపక్షం గొంతులు నొక్కడం సరికాదన్నారు.

**అబద్ధాలు మాట్లాడితే అవకాశం ఇవ్వం- మున్సిపల్ వైస్ ఛైర్మన్ :** అబద్ధాలు మాట్లాడితే అవకాశం ఇవ్వమంటూ వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ అన్నారు. తాము మైనార్టీ కాలనీకి దాదాపు రూ.24 లక్షల రూపాయలతో రోడ్డు వేయడం జరిగిందని తెలియకపోతే తెలుసుకోవాలని లేకపోతే తనతో పాటు వస్తే రోడ్డును చూపిస్తామని అన్నారు. అలాగే 24 వ వార్డు కౌన్సిలర్ చంద్రమోహన్ రెడ్డి అనారోగ్యంతో ఉండడంతో గత మూడు నాలుగు కౌన్సిల్ సమావేశాలకు హాజరు కాకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టే విషయం ఆయనకు తెలియలేదని శిల్పా హాస్పిటల్ కు రోడ్డు వేయడం ఎమ్మెల్యే ఆదేశాల మేరకేనని అన్నారు. విషయాలు తెలుసుకోకుండా అధికారులపై అనవసరమైన మాటలు మాట్లాడడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, మేనేజర్ వరప్రసాద్, డి ఈ ఈ లు మనోహర్ రెడ్డి, నీరజ, ఆర్వో బేబీ, టి పి ఓ గోపాలకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



వాదోపు వాదాలు చేసుకుంటున్న వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు

## వాసవీమాత పాదుకలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేసిన ఆర్యవైశ్యులు


అమ్మవారి పాదుకలను తీసుకొస్తున్న ఆర్యవైశ్యులు

**అవుకుమేజర్,న్యూస్‌ః** పెనుగొండ నుండి అవుకు చేరిక శ్రీ వాసవీమాత పాదుకలను అవుకు ఆర్యవైశ్య సంఘం వారు యువజన సంఘం వారు ఊరేగింపుగా అమ్మవారిశాలకు తీసుకొని వచ్చి అనంతరం ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి చీర, సారె, పసుపు కుంకుమలు, గాజులు, పూలు సమర్పించి పూజలు చేశారు. పెనుగొండ నుండి 10సంవత్సరములకొకసారి అవుకు వాసవీమాత ఆలయానికి వచ్చే పాదుకలను ఆర్యవైశ్యులు ఎంతో పవిత్రమైనవిగా భావించి పూజలు జరుపుతారు. ఈ కార్యక్రమంలో అవుకు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మేడం ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ తళ్లం నాగభూషనం, యువజన సంఘం అధ్యక్షుడు తాలేపల్లె నాగేంద్ర కుమార్, ఫోటోస్టూడియో శ్రీనివాసులు, తాలేపల్లె బలరాం పలువురు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి పాదుకలకు విశేషంగా పూజలు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్య వైశ్య మహిళందరూ భక్తితో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం గావించారు.

## భారత రాజ్యాంగమే దేశానికి రక్ష..!


పుస్తకాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశానికి రక్షణ కవచమని, రాజ్యాధికారాన్ని నియమాలుతెలుసుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో పాటించాలని వక్తలు కోరారు. శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్నీ కళ్యాణ మండపంలో అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ దేవదానం అధ్యక్షతన భారత రాజ్యాంగం కల్పించిన విద్య, ఉద్యోగం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, మల్లెల గ్రూప్స్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజు, బహుజన వక్త మోజెస్, ఆదోనికి చెందిన అంబేద్కరిస్ట్ అమలనాథ్‌లు మాట్లాడుతూ.. చదువు ద్వారానే ఆర్థికంగా సామాజికంగా స్థితిగతులు మారుతాయని, పూలే, అంబేద్కర్ చదువు అనే ఆయుధాన్ని చేజిక్కుకొని మహనీయులుగా ఆవిర్భావించారని గుర్తు చేశారు. హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికారం చదువుతూనే సాధ్యం అని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు వేసుకునేందుకు బడిబాట పట్టించే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.అలాగే యువత కూడా రాజకీయాల్లో రాణించాలని తెలిపారు. భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరుడుని ఓటు హక్కు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కిందన్నారు.ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందరూ చదువుపై దృష్టి సారించాలని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దన్నారు. అనంతరం నక్కలమిట్ట శ్రీనివాసులు రచించిన నా అనుభవాలు.. జ్ఞాపకాలు అనే పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ బాలయ్య, కదిరికోట అదెన్న, డాక్టర్ గణేష్, బతకన్న, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుని కష్టాల్లోకి నెట్టి వైసీపీ పైశాచిక ఆనందం

**మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**టిడిపి రిలే నిరాహార దీక్షకు ముస్లిం, మైనార్టీ నాయకుల సంఘీభావం**


చంద్రబాబు త్వరగా విడుదల అవ్వాలని కోరుతూ ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన 73 ఏళ్ల చంద్రబాబుని కష్టాల్లోకి నెట్టి వైసీపీ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు విమర్శించారు. ఆదోనిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో దీక్షలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతూనే ఉన్నాయి. పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర శుక్రవారం 17వ రోజున టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణుల రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఈదీక్షకు ముస్లిం, మైనారిటీ నాయకులు విజువల్ బాషా, ఖాద్రి, అలీ సాహెబ్, మసీద్ మామ, అప్సర్ భాష, అల్తాఫ్, జాఫర్, ఆరిఫ్,ఇంతియాజ్, ఫక్రుద్దీన్,మాభాష, పీరా, రసూల్, వలి, అల్తాఫ్, షరీఫ్, హుసేని, సదుల్లా, వెల్డింగ్ భాష, సజ్జాద్ హుస్సేన్, రియాజ్ తదితరులుపెద్దఎత్తున హాజరయ్యి సంఘీభావంప్రకటించారు. మాజీ సీఎంచంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు త్వరగా విడుదల అవ్వాలని కోరుకుంటూ వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తామంతా 'బాబు తోడుగా' ఉంటామని నినదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్లీ నారా చంద్రబాబునాయుడు నాయకత్వం చాలా అవసరమని పేర్కొన్నారు. చంద్రబాబు, లోకేష్‌ల ప్రజాదరణను చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టిందని మండిపడ్డారు. అక్రమ కేసులకు అరెస్టులకు తెలుగుదేశం పార్టీ భయపడే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో వైసీపీ అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రశ్నించిన వారిపై అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నిరంకుశ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. చంద్రబాబు క్షేమంగా బయటకు వచ్చేవరకు తామంతా న్యాయపోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. టిడిపి సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, బుద్ధారెడ్డి, మారుతినాయుడు, శంకర్, మల్లికార్జున, రంగన్న, వల్లమన్న, లక్ష్మీనారాయణ, లోక్ నాథరెడ్డి, శాదికాబేగం, రామకృష్ణ, మురళి, రాజశేఖర్, విరుపాక్షి, ప్రతాప్ రెడ్డి, విశ్వనాథ్ గౌడ్, ప్రహ్లాద రెడ్డి, అయ్యన్న, వెంకటేష్ చౌదరి, గోవిందప్ప, విరుపాపురం వీరేష్, బ్రహ్మ, శివ, మారెప్ప, నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంపీ




**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ ః** దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారని, దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్‌కుమార్ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఎంపీ, జగనన్న ఆరోగ్య సురక్ష కింద బిపి, షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా, డెంగ్యూ టెస్టులు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, డాక్టర్లు కూడా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ వి.వెంటక రంగారెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డాక్టర్లు పద్మవిజయశ్రీ, ఇక్బాల్ హుసేన్, వెంకట రమణ, శివబాల, కిరన్‌కుమార్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంరతం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ చింతా ప్రభాకరెడ్డికి జీవిత సాఫల్య పురస్కారాన్ని సూపరింటెండెంట్ చేతుల మీదుగా అందజేశారు. ఈ పథకాన్ని అనంతపురానికి చెందిన మానవతా స్వచ్ఛంద సంస్థ, తెలుగు వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థవారు డాక్టర్ ప్రభాకర్ రెడ్డికి అందజేశారు.

## కాళికాంబ గుడిలో 108 టెంకాయలు కొట్టిన టి.జి భరత్

**చంద్రబాబు బయటకు రావాలని టెంకాయల సమర్పణ**

**సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ విజయవంతం అవుతుందని ఆశిస్తున్నాం.. టి.జి భరత్**


ఆలయలంలో టెంకాయలు కొడుతున్న టి.జి భరత్

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా బయటకు రావాలంటూ కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని వన్ టౌన్ లో ఉన్న కాళికాంబ ఆలయంలో 4వ వార్డు ఇంచార్జి ఊట్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో అమ్మవారికి 108 టెంకాయలు కొట్టారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో టిజి భరత్ మాట్లాడారు.చంద్రబాబునాయుడుకు అంత మంచి జరగాలని ఎంతో మహిమకలిగిన కాళికాంబను కోరుకున్నట్లు చెప్పారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. సుప్రీంకోర్టులో ఆయన వేసిన క్వాష్ పిటిషన్ ద్వారా కేసును కొట్టేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఆయన అరెస్టును నిరసిస్తూ దీక్షలు చేయడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు అరెస్టు విషయంలో ప్రజలు స్వచ్ఛందంగా స్పందిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా మహిళలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఆయనపై నమోదు చేసిన కేసుల్లో ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా క్లీన్ చీట్‌తో ఆయన బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. బయటకు వచ్చిన తర్వాత రెట్టించిన ఉత్సాహంతో ఆయన పనిచేస్తారన్నారు. జైలులో ఆయన భోజనం చేసేందుకు టేబుల్ కూడా ఏర్పాటుచేయకపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆరోగ్యం బాగుండాలని అందరం కోరుకుంటున్నామన్నారు. టిడిపి నేతలు కలీం బాషా, పరమేష్, నాగవీరాంజనేయులు, శేషగిరిశెట్టి, మారుతీ శర్మ, రాజ్యలక్ష్మి, చేపల రమేష్, తిమ్మోజీ, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత


ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో, మేజర్ సర్పంచ్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతఅందరిబాధ్యత అని ఎంపీడీవో నాగేష్, మేజర్సర్పంచ్ హైమావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో స్వచ్ఛత సేవా కార్యక్రమం క్రింద గ్రామంలో అధికారులు విద్యార్థులు, అధికారులు ర్యాలీనిర్వహించారు.గ్రామంలోని పురవీధుల గుండా పరిశుభ్రత వల్ల కలిగే లాభాలను వివరిస్తు నినాదాలు చేశారు. అనంతరం కురువ పేటలో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకు గాను ప్రజలు తమ ఇంటి పరిసరాల చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. దోమలు, ఈగలు ప్రభల కుండా చర్యలు తీసుకోవాలన్నారు.సతీష్ శానిటరి ఇన్స్పెక్టర్ మలాంగ్, అడ్వకేట్ చంద్రశేఖర్, మదీనా, మెకానిక్ మలాంగ్, సిబ్బంది పాల్గొన్నారు.

### టిడిపి సానుభూతిపరుల ఓట్లు

## గల్లంతవుతున్నాయి.. టి.జి భరత్

**15 రోజులకోసారి ఓట్లను చెక్ చేసుకోవాలన్న టి.జి భరత్**

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూల్లోని ధర్నా చౌక్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఎలాంటి ప్రూఫ్ లేకుండా అరెస్టు చేసిన కేసు ఇండియాలో ఇదే కావచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. రాష్ట్రంలోపన్నులుపెరిగాయని,కరెంట్‌బిల్లుపెరిగిపోయిందన్నారు. పేదలకు మూడు పూటలా అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మూతపడ్డాయన్నారు. ఒక పింఛన్‌దారుడు మూడు పూటలా అన్న క్యాంటిన్లలో అన్నం తింటే ఇంకా రూ.500కి పైగామిగిలేదన్నారు.తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు ఉన్నాయో లేదో ప్రతి 15రోజులకు ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని,కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే రాష్ట్రంతో పాటు కర్నూలు అభివృద్దిలో ముందుకెళుతుందన్నారు. తాను గెలిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ వచ్చిన సమయంలో కర్నూలును ఫార్మాసిటీ చేద్దామని తనతో అన్నారన్నారు. చంద్రబాబు కూడా కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని చెప్పారన్నారు. లాయర్లు ఆలోచించాలని, కర్నూలుకు హైకోర్టు రావడం అంత సులువు కాదన్నారు. ఇది సుప్రీంకోర్టులో తేలాల్సిన అంశమన్నారు. టిడిపి వస్తే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకురావడం తన బాధ్యతన్నారు. అందుకే ప్రజలందరూ ఆలోచించి సరైన ప్రభుత్వాన్ని ఎన్ను కోవాలన్నారు.కార్పోరేటర్ రవణమ్మ, నేతలు నాగరాజుయాదవ్, అబ్బాస్, రాజ్యలక్ష్మి, రాజశేఖర్ యాదవ్, రామాంజనేయులు, చంద్రశేఖర్, వినోద్, బాలు, ఏసు,మహేష్,ప్రభాకర్, సుంకన్న,రాజశేఖర్‌రెడ్డి,ప్రసాదరావు, పాల్గొన్నారు.





విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

## రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ ధ్యేయం

### – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

### – రాయితీపై పప్పు, శనగ విత్తనాలు పంపిణీ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రాయితీపై రైతులకు శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మెన్ బెల్లం మహేశ్వర్‌రెడ్డి, కర్నూలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శాలురెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన, ఆయన రైతులపై చూపుతున్న ప్రేమానురాగాలు వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని గుర్తు చేస్తున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని రైతులకు మేలు చేయడం కోసం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. శనగ పంట కోసం రైతులకు పప్పు శనగలను రాయితీపై రైతు భరోసా కేంద్రాల్లో అందించడం జరుగుతుందని తెలిపారు. 3450 క్వింటాళ్లు మండలానికి మంజూరయ్యాయని రైతులు ఇప్పటి వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా 650 క్వింటాళ్లు నమోదు చేసుకున్నారని క్వింటా ధర రూ.8100 కాగా 40 శాతం రాయితీతో ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులకు సబ్సీడి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గంగాధర్ గౌడు, ఎంపీపీ తిప్పన్నా, సింగిల్ విండో చైర్మెన్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగ తిరుపాల్, శంకర్‌రెడ్డి, వ్యవసాయ అధికారులు ఏఈఓ భాస్కర్, సచివాలయాల జెఏసి కన్వీనర్ లోటరీ బాష, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పంట వేసిన ప్రతి రైతు ఈ క్రాప్‌బుకింగ్ చేసుకోవాలి

**కర్నూలు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :**జిల్లాలో పంట వేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని జెసి నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ శుక్రవారం వీడియో కాన్ఫనెర్స్ హాలు నుంచి రెవెన్యూ అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేసిన తర్వాత ఇకెవైసి చేయాలని, ఇందులో విఆర్‌ఓలు చాలా తక్కువ పురోగతి సాధిస్తున్నారని, మన జిల్లాలో 1700 మంది కౌలు రైతులను గుర్తిస్తే అందులో 327 మందికి మాత్రమే రుణాలు ఇచ్చారని, మిగిలిన వారికి కూడా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్డు భూముల వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆదోని స బ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్‌ఓ మదుసూదన్‌రావు, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తత అవసరం



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తత అవసమని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కామినేని ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె వ్యాధి లక్షనాలు గుర్తించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గుండె వ్యాధులు, నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోడ పత్రిక విడుదల చేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ అడిషన్ క్యాబినేట్ సెక్రెటరీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుండె వ్యాధి నిపుణులు డాక్టర్‌రాఘవేంద్ర, కామినేని ఆస్పత్రి సిఈఓ డాక్టర్ చంద్రశేఖర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్ గిరి, పవన్, గోపినాథ్, మంజునాథ్‌రెడ్డి, కామినేని ఆస్పత్రి డిజిఎం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్షపై శిక్షణ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా యువజన వైఎస్ఆర్ పార్టీ జెసిఎస్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జులకు జగనన్న ఆరోగ్య సురక్ష శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు నగరంలోని బిర్లా కాంపౌండ్‌లోని వైసిపి జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సలహాదారు చల్లా మధుసూదన్‌రెడ్డి, మేయర్ బి.వై.రామయ్య హాజరవుతారని, ఇన్‌ఛార్జులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

# సత్యధర్మాలు జీవితాన్ని బోధిస్తాయి

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సమాజంలో సత్యధర్మాలు పాటించడం వల్ల మానవ జీవితానికి శోభానిస్తాయని ఉమ్మడి జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డా.మల్లు వెంకట్‌రెడ్డి అన్నారు. హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో బండిఆత్మకూరు మండలంలోని వెంగల్‌రెడ్డిపేట గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ముగింపు కార్యక్రమం సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు.



గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ఆధ్యాత్మిక విలువలను తెలుపుందని సత్యధర్మాలు పాటించడం ద్వారా మానవుని జీవితంలో వెలుగు నిండుతుందని సమాజంలో అతస్యధర్మాలు పెరిగే కొద్ది మానవుల జీవనం క్షోభిస్తుందని తెలిపారు. గ్రామంలో నాలుగు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై భక్తులకు ప్రవచనాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగల్‌రెడ్డిపేట గ్రామ సర్పంచు దంపతులు పల్లె సోమశేఖర్‌రెడ్డి, పల్లె నాగమణి, అర్చకులు సదాశివారావు, దేవేందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కృష్ణవేణి, మద్దిలేటి, దస్తగిరమ్మ, పెద్ద సంఖ్యలో భక్తతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఒకేరోజు 800 మందికిపైగా

## ఉచిత గుండె స్క్రీనింగ్ టెస్టులు

### రికార్డు నెలకొల్పిన కామినేని ఆస్పత్రి



**కర్నూలురూరల్, మేజర్‌న్యూస్:** ఒకే రోజు 800లకు పైగా గుండె స్క్రీనింగ్ టెస్టులు ఉచితంగా చేసి కర్నూలులోని కామినేని ఆస్పత్రి రికార్డు సృష్టించింది. 6 వేల మందికిపైగా ప్రతిజ్ఞ చేయించింది. ఒకే రోజుఇంత మందికి స్క్రీనింగ్ టెస్టులు ఉచితంగా చేయడం రాయలసీమలోనే ప్రథమం. వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకుని జెమ్‌కేర్ కామినేని హాస్పెటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర చెరుకు, సిటజవి, ఎస్.సర్జన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కార్డియాక్ అనేస్తీషియా డాక్టర్ ఆదిత్య మాట్లాడారు. మనిషి అవయవాల్లో ఎంతో ప్రాధాన్యత కలిగినది గుండెకు ఎలాంటి అనారోగ్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకుని చెడు వ్యసనాలకు పడకుంటే గుండె పని తీరు బాగుంటుందన్నారు.

జెమ్.కేర్ కామినేని హాస్పత్రి అందిస్తున్న ఉచిత గుండె వైద్య పరీక్షలతోపాటు ఒక కొత్త ఆ్యకేజీ (రూ.499)కు ఈసిజి. 2డి ఎకో, కార్డియాలజీ కన్సల్టేషన్ హాస్పిటల్ ఎం.డి, సిఈఒ డాక్టర్ ఎస్.వి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బిపి, షుగర్ పెరగకుండా చూసుకోవాలన్నారు. ధూమపానం, మద్యపానంలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి రోజువ్యాయామం, యోగా చేయాలన్నారు. అనంతరం ఆయా విభాగాల్లో సేవలందించిన వారిని సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఒఒ డాక్టర్ గణేష్, మార్కెటింగ్ హెడ్ రమణబాబు, ఆపరేషన్ హెడ్ నదీమ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**కర్నూలు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. శుక్రవారం నగరంలోని సంకల్‌బాగ్ శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా బీ హెల్దీ.. బీ హ్యాపీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆయన పాల్గొని ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ప్రజల్లో విద్యార్థుల్లో ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించేందుకు శ్రీ చైతన్య ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు దంత పరీక్షలు చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఎజిఎం



సురేష్, ఆర్ఐ సీతరామిరెడ్డి, ప్రిన్సిపాల్ రమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవ్యశ్రీని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** భవ్యశ్రీని అతికీరాతకంగా మానభంగం చేసి ఆపై హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేర సంఘం గౌరవ అధ్యక్షులు వడ్డే నారాయణ, జైభీమ్ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిక్కిం జానయ్య, మాదిగ వడ్డేర సంఘం నాయకులు వడ్డే విజయ కుమార్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలతో కలిసి స్థానిక రాఘవేంద్ర సర్కిల్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిత్తూరు జిల్లా పెనమలూరు మండల పరిధిలోని కావూరు పల్లె పంచాయతీ వేణుగోపాలపురంలో వడ్డే భవ్యశ్రీ అనే మైనర్ బాలికను 17న నలుగురు వ్యక్తులు అత్యాచారం చేసి అత్యంత కిరాతకంగా హతమార్చి గుర్తు పట్టకుండా ఉండేందుకు గుండు గీసి కనుబొమ్మలను, నాలుకను కోసి చంపడం హేయమైన చర్య అని విమర్శించారు. ఈ సంఘటన జరిగి మూడు రోజులు గడిచినా దీనిపై స్థానిక ఎమ్మెల్యే రోజా కూడ మహిళగా స్పందించకపోవడం శోచనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రత్యేక దిశ చట్టం తెచ్చారని, అది కేవలం అలంకార ప్రాయమైందని



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ఆరోపించారు. ఇది ప్రభుత్వానికి తీరని మచ్చన్నారు. దిశ చట్టం ఏం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఆ రాక్షసులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, మాదిగ నాయకులు రత్నం మాదిగ, ఉపాధ్యాయునీలు పుష్పలత, సువర్ణ, సుహాసిని, వీణా, సుల్తానా, ఉమామహేశ్వరి, పిఇటి నరసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.



### పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ

# త్వరగా పూర్తి చేయండి

### జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు ఇన్వెస్టిగేషన్ త్వరగా చేసి ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి త్వరగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జెసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ అధికారుల వద్ద అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పెండింగ్లో ఉన్నాయని ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తి చేసి ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసి పంపించినట్లయితే పరిహారం రెవెన్యూ శాఖ నుండి త్వరగా బాధితులకు అందించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇన్వెస్టిగేషన్ పూర్తయి, ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసిన కేసుల సంఖ్య, రెవెన్యూ వారి దగ్గర నమోదు చేసిన ఎఫ్ఐఆర్ మానిటరీ రిలీఫ్ సంఖ్యలో మిస్ మ్యాచ్ కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.. 2023 సంవత్సరానికి సంబంధించి 42 కేసులకి సంబంధించి ప్రపోజల్స్ ఇంకా సెక్షన్ కి రాలేదని, మిగిలిన కేసులకు మానిటరీ రిలీఫ్ ఎఫ్ఐఆర్ మీద 7,25,000 రూపాయలు, చార్జ్ షీట్ మీద 4 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని సెక్షన్- సి సూపరింటెండెంట్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఎక్కడెక్కడ పెండింగ్లో ఉన్నాయో మండలాల వారీగా తహసిల్దారులకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశాలు నిర్వహించుకున్న తర్వాత చర్చించిన సమస్యల పైన ఎటువంటి యాక్షన్ తీసుకున్నారు అనే విషయాన్ని హాజరయిన వారికి తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను



మాట్లాడుతున్న జెసి నారపుమౌర్య

ఆదేశించారు. సివిల్ రైట్స్ డే జరపాలని అధికారులను ఆదేశించారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దిన్నెదేవరపాడు, తాండ్రపాడు, ఓర్వకల్లు, కర్నూలు చుట్టుపక్కల ప్రదేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన డి పట్టా భూమిని ఎవరికైనా అమ్మితే, అటువంటి స్థలాలను కూడా వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నారని, అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని జెసి దృష్టికి తీసుకొని రాగా అటువంటి వాటి మీద తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోడుమూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్దుర్తి మండలం బోయినపల్లి గ్రామంలో మైనర్ బాలికను రేప్ చేశారని ఆ విషయంలో ఎస్సీ ఎస్ అట్రాసిటీ కేసు నమోదు చేస్తే ఇంతవరకు న్యాయం జరగలేదని, న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ని కోరారు. అదనపు ఎస్పి మాట్లాడుతూ 2013 నుండి 2023 వరకు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 53 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, ఎస్సీఎస్టీ సెల్ కి సంబంధించి 15 కేసులు పెండింగ్ లో ఉన్నాయని అందులో ముఖ్యంగా 2023 సంవత్సరానికి సంబంధించి వివిధ డివిజన్ల డిఎస్పి ల వద్ద ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 37 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, ఎస్సీఎస్టీ సెల్ డిఎస్పి వద్ద 6 కేసులు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. తదనంతరం మన్యువల్ స్కావెంజర్ కమిటీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పీ యుగంధర్ బాబు, కర్నూల్, పత్తికొండ డిఎస్పీ లు, డిఆర్ఓ మధుసూదన రావు, కర్నూల్ ఆర్ డి ఓ హరి ప్రసాద్, పత్తికొండ ఆర్డిఓ మోహన్ దాస్, ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాములు,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రంగలక్ష్మి దేవి, మన్యువల్ స్కావెంజర్ కమిటీ మెంబర్ బాబుజి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కుట్ర, కుతంత్రాలను చిత్తు చేస్తాం

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్ర, కుతంత్రాలను ఎదుర్కొని వాటిని చిత్తు చేయడానికి తెదేపా నాయకులు,(కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర వాణిజ్యసెల్ నాయకులు మెకానిక్ నారాయణ అన్నారు. శుక్రవారం ఆలూరు లో టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో 19 వరోజు నిర్వహించిన రిలే దీక్షలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు,లోకేష్ లపై కుట్ర పూరిత కేసులు నమోదు చేస్తున్నారని ఎటువంటి ఆధారాలు లేకున్నా ఎఫ్ ఐ ఆర్ లో పేర్లు లేకున్నా అరెస్టు చేసి అనంతరం కేసు నమోదు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికయినా రాష్ట్రంలో ప్రజాగ్రహం రాకముందే ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు తిప్పయ్య,అశోక్ యాదవ్, రఘురెడ్డి, పాల్ రెడ్డి,ఉమాకాంత్ స్వామి,విష్ణు, భాస్కర్ నాయుడు, నాగరాజు, ఎంపీటీసీ తంగరడోన నరసన్న, సర్పంచ్ మోహన్ రాజు, దేవేంద్ర, రాము యాదవ్, అంజినయ్య, రాముడు, సవారిలక్ష్మిపతి, మసాల జగన్, శివ, శేఖర్, ఉరుకుందు, బెట్టింగ్ రాజులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర వాణిజ్య సెల్ నాయకులు నారాయణ

## వైకాపా లీగల్‌సెల్ నియామకాలపై హర్షం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వైకాపా లీగల్‌సెల్ కు జోనల్, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో న్యాయవాదుల నియామకం జరపడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎమ్మిగనూరు న్యావాదులతో పాటు జోనల్ లీగల్ సెల్‌కు ఇంచార్జ్‌గా నియమితులు అయిన మిరపకాయల ప్రభాకర్, జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు పి సువర్ణరెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గం వైకాపా లీగల్ సెల్ అధ్యక్షులు గురురాజారావు ఎమ్మిగనూరు న్యాయవాదుల సమక్షంలో వైకాపా ముఖ్యనేతలు చేపట్టిన ఈ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేపట్టని విదంగా న్యాయవాదులకు 5000 గౌరవవేతన అందించిన ఘనత జగనన్న కే దక్కిందన్నారు. అనంతరం వారు స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. నూతనంగా ఎంపికైన లీగల సెల్ న్యాయవాదులను ఎర్రకోట అభినందించారు. ఈకార్యక్రమంలోమల్లికార్జున రెడ్డి, చిన్ననాగరాజు, కుమార్, సోమన్న, ఇజ్కియా, రంగనాథ్, బాషా, హనుమంతు, సోమన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎర్రకోటను కలిసిన వైకాపా లీగల్‌సెల్

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి



మహిళకు చెక్కును అందజేస్తున్న నాగిని రవి సింగారెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** పేదింటి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, స్వయం సంవృద్ధి సాధించి తమకాళ్ళపై తాము నిలబడేందుకు తమవంతుగా శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా రుణాలను అందించడం జరుగుతుందని ఈ రుణాలను లబ్ధిదారులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని శిల్పా మహిళా సహకార్ బ్యాంక్‌చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి తెలిపారు. శుక్రవారం 120మంది మహిళలకు రూ.15లక్షల 50వేలు రుణాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈబ్యాంకు ద్వారా పేద మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలను అందజేస్తూ ఆర్థిక స్వావలంబనకు, సాధికారతకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. మహిళలు స్వయంగా తమకాళ్ళపై నిలబడినప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి సాధించినట్లవుతుందని తెలిపారు. రుణాలు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ పూర్ణిమ మేనేజర్ హరిలీల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

### ఓర్వకల్లు విమానాశ్రయానికి

## బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ ఎయిర్పోర్ట్ అవార్డు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఓర్వకల్లు విమానాశ్రయానికి బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ ఎయిర్పోర్ట్ అవార్డు లభించిందని విమానాశ్రయం డైరెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రయాణికులకు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి పర్యాటక శాఖ మంత్రి రోజా చేతుల మీదుగా ఈ అవార్డు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. సిబ్బంది, అందరి సహకారంతో ఈ అవార్డు లభించిందని అన్నారు. ప్రయాణికులకు మంచి సేవలు అందించి విమానాశ్రయానికి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు.



మంత్రి రోజా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఓర్వకల్లు విమానాశ్రయం డైరెక్టర్ విద్యాసాగర్

### భవ్యశ్రీ మృతికి కారణమైన కామాంధులను

## వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి



**ఆలూరు, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లాలో ఇంటర్ విద్యార్థి భవ్య శ్రీ మృతి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఆలూరులో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య, ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనమలూరు మండల పరిధిలో వడ్డెర భవ్యశ్రీ ని హత్యాచారం చేసి చంపేసి బావిలో పడేసిన ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసిందని తక్షణమే హత్య చేసిన నలుగురికి ఉరి శిక్ష విధించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత, బీసీల అమ్మాయిలకు ఎక్కడ కూడా భద్రత లేదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ చట్టం ఎక్కడ పనిచేస్తుందని అణగారినవర్గంలో పుట్టడం భవ్యశ్రీ కి శాపంగా మారిందని దోషులను వెంటనే శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివేక్,విశాల్, జితేంద్ర,కోట్ల యూత్ ఉగాది రాము యాదవ్, అంజి, నరసింహ,మహేష్,అఖిల్, ఉమేష్ తదితరుల పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ప్రజా సంకల్పం పెరుగుతుందే తప్పా తగ్గదు

### – టీడీపీ సీనియర్ నాయకులు



రిలే నిరాహారదీక్షలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**ఆదోని, మేజర్‌న్యూస్ :** టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు మోస్తున్న కష్టాల భారాన్ని తెలుపుకొన్న నాయకుడని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ యార్డు మార్కెట్ చైర్మన్లు మాన్కి దేవేంద్ర, మదిరె భాస్కర్‌రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకుడు సౌదీ రవూఫ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, 16వ రోజు రిలే నిరాహారదీక్షలో వారు మాట్లాడుతూ, బాధ్యతల భారాన్ని తన భుజాల మీద వేసుకునే ప్రజా నాయకుడు చంద్రబాబుకు సీఎం జగన్‌రెడ్డి అక్రమ అరెస్టు చేయించడం ఆ పార్టీకి అద్దం పడుతుందన్నారు. మనిషి మీద ఇన్ని ఆరోపణలు ఏదుర్కొన్నా, ప్రజా సంకల్పం పెరుగు తుందేగాని తగ్గదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాంబగల్ ఫక్రుద్దీన్, సోమశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున, రామచంద్ర, నాయకులు శ్రీనివాసులు మల్లేశ్వరప్ప, మద్దికెర రామ కృష్ణ, మైనార్టీ ఎం.డి హుస్సేన్, నారాయణపురం షాషావలి, కారు మంచి రామకృష్ణ, రాముడు, బద్రీ, మదిరె గోవింద, రమేష్, నాగరాజు, పరమేష్, తిమ్మప్ప, షేక్, బడేసాబ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆర్థికసాయం అందించిన ఎస్సై నాగేంద్ర



**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** హాలహర్వి మండలంలోని బాపురం గ్రామం లో తల్లి దండ్రులను కోల్పోయిన అనాద పిల్లలు గణేష్,పూజితలకు హాలహర్వి ఎస్ఐ నాగేంద్ర 5000 అర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తల్లి దండ్రులను కోల్పోయిన అనాద పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు అమ్మ జ్యోతి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే మండలంలో మనసున్న పెద్దలు పిల్లలకు సహకారం అందించాలని వారు కోరారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాజశేఖర్‌రావు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం క్షేత్రానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా ఈఓ శేషవస్త్రం, జ్ఞాపికతో సత్కరించారు. వీరి వెంట నంద్యాలకు చెందిన పలువురు న్యాయమూర్తులు ఉన్నారు.


మహానంది క్షేత్రంలో న్యాయమూర్తికి జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

# టీడీపీ అభ్యర్థులు..సంతలో పశువులు

**– టీడీపీ నాయకులపై వైస్ చైర్మెన్ వివాదాస్పద వ్యాఖ్యలు**
**– జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేద్దాం**
**– అధికార ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం**

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** మున్సిపల్ ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను సంతలో పశువులు కొన్నట్లు కొన్నామని మున్సిపల్ వైస్ చైర్మెన్ పాంషావలి వ్యాఖ్యానించారు. టీడీపీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవలేక తమను వేడుకొని అమ్ముడుపోయారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. టీడీపీ అభ్యర్థులను పశువులతో పోల్చడంతో నంద్యాల కౌన్సిల్ సమావేశంలో అధికార ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదానికి కారణమైంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా పిలుపునిచ్చారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. అజెండా ఆమోదించిన తర్వాత పలు అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా టీడీపీ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, వైస్ చైర్మెన్ పాంషావలి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. పద్మావతినగర్‌లోని మున్సిపల్ స్థలం ఆక్రమణపై వలి మాట్లాడుతూ ఆక్రమణను ఎందుకు తొలగించలేదని సమావేశం దృష్టికి తెచ్చారు. ఈ సమయంలో కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి మాట్లాడుతూ గతంలో ఎన్నో సార్లు మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ ఆస్తులను కాపాడుకుంటామని స్పష్టం చేశామని, ఇప్పుడు ఎవరో చెబితే చేయడం లేదని చెప్పడంతో వలి జోక్యం చేసుకొని ప్రజల నుంచి ఎన్నుకోబడ్డానని చైర్మెన్ సమాధానం చెబుతారని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో వైస్ చైర్మెన్ పాంషావలి జోక్యం చేసుకోవడంతో ఇద్దరిమధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఏకగ్రీవంగా ఎన్నికయ్యావని ప్రజలు ఓట్లు వేసి గెలిచి ఉంటే తెలుస్తుందని వలి చెప్పడంతో పాంషావలి మాట్లాడుతూ మీ వాళ్ళు అమ్ముడుపోయారు. మీ వాళ్ళను సంతలో పశువులను కొన్నట్లు కొన్నామని, మీ ఇన్‌చార్జి చేతకానివాడంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నేను, మా ఎమ్మెల్యే మా పెద్దాయన టీడీపీ నాయకులను, కార్యకర్తలను కొన్నామని మీకు సిగ్గు ఉంటే మాట్లాడతారా అంటూ ఒక్కసారిగా వైస్ చైర్మెన్ వ్యాఖ్యలు దుమారాన్ని రేపాయి. కొద్దిసేపు సమావేశంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఊహించని పరిణామంతో అధికార ప్రతిపక్ష సభ్యులు అవాక్కయ్యారు. చైర్మెన్ వారించే ప్రయత్నం చేసినా ఫలితం ఇవ్వలేదు. కౌన్సిలర్ నాగినిరెడ్డి జోక్యం చేసుకోవడంతో సద్దుమణిగింది. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలుపొందిన సభ్యులకు ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ మహబూబ్ వలి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వతంత్ర కౌన్సిలర్ శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ కాంప్లెక్స్‌ను పరిశీలించి అభివృద్ధి చేయాలని కోరినా ఇంత వరకు స్పందన లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలో ఆవులు పలు ప్రాంతాల్లో సంచరిస్తున్నాయని ఓనర్లను గుర్తించి వాటిని బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తాజాగా ఒక ఆవు అస్వస్థతకు గురయితే యజమాని పట్టించుకోలేదని తానే స్వయంగా వైద్య పరీక్షలు చేయించిన తర్వాత యజమాని ఆవు మాదంటూ తీసుకెళ్ళారని చెప్పుకొచ్చారు. అనంతరం పలు సమస్యలపై సమావేశంలో చర్చించారు.

**మున్సిపల్ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటాం – కమిషనర్ :** నంద్యాల పట్టణంలోని పద్మావతినగర్ మున్సిపాలిటి కి అప్పగించిన స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని కమిషనర్ రవిచంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ స్థలం ఆక్రమణపై మహబూబ్ వలి సమావేశంలో చైర్మెన్ దృష్టికి తీసుకొని వచ్చారు. ఆక్రమణ దారునికి నోటిసు ఇచ్చామని టిపిఓ అధికారులు తెలిపారు. ఆక్రమణదారునికి నోటిసులు ఇవ్వడానికి వెళ్లితే ఆయన అందుబాటులో ఉండటం లేదని కమిషనర్ సమాధానం ఇచ్చారు. త్వరలోనే మున్సిపల్ ఆక్రమణ స్థలంలోని షెడ్‌ను తొలగించి మున్సిపల్ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని సభ్యులకు హామి ఇచ్చారు.


మాట్లాడుతున్న శ్యామ్‌సుందర్‌లాల్


పాంషావలి వర్సెస్ మహబూబ్ వలి







# గుండె,ఆరోగ్యంపై దృష్టి సారించాలి..

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** నానాటికీ పెరిగిపోతున్న గుండె జబ్బులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా స్థానిక హెల్త్ క్లబ్‌లో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొన్నేళ్ల కిందటి వరకూ యాభై ఏళ్లు దాటిన వారికే గుండె జబ్బులు వచ్చేవనీ, ప్రస్తుత కాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నపిల్లల్లో కూడా గుండె జబ్బులు వస్తున్నాయని అన్నారు. ఈ మార్పును దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ కుటుంబాలను కాపాడుకోవాలని అన్నారు. గుండెకు సంబంధించి నడివయస్కులు తరచూ చేయించుకుంటున్న ఈసీజీ, 2డి ఎకో వంటి పరీక్షలను పదిహేనేళ్లు దాటిన పిల్లలకు కూడా చేయించాలని టీజీ వెంకటేష్ సూచించారు. కార్య క్రమంలో పాల్గొన్న తమిళనాడుకు చెందిన ప్రముఖ కార్డియాలాజిస్ట్ డా. జార్జి జోసెఫ్ మాట్లాడుతూ భారత దేశంలో గుండె జబ్బులు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. సమాజలో ప్రతి వ్యక్తీ గుండె పనితీరు గురించి సమగ్రంగా అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఆకస్మాత్తుగా ప్రాణాలు తీసే గుండె జబ్బులను ముందే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా వైద్య రంగంలో అనేక పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి , కార్డియాలాజిస్ట్ డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఇరవైయేళ్లుగా హార్ట్ ఫౌండేషన్ ద్వారా వరల్డ్ హార్ట్ డే ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త డా. కేవీ సుబ్బారెడ్డి, డా. భవానీ ప్రసాద్, డా. గెలివి సహదేవుడు , ఫౌండేషన్ సభ్యులు , నగర ప్రజలు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మాజీ ఎంపి టీజీ వెంకటేష్

